జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
శనివారం 20 12 2025
సంపుటి 1 సంచిక 29
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

## విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ | ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ | క్రైమ్ రిపోర్టర్లు

7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)



### ప్రధాని మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రధానం.
దశ, న్యూ ఢిల్లీ : ప్రధాని మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ..

4



### భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు ఘన స్వాగతం.
దశ, హైదరాబాద్: భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

4

### అన్నదానం.. ఎంతో పుణ్యకార్యం




దశ, కాచిగూడ : ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు.

4

# సమస్యలతో సర్పంచ్‌లకు స్వాగతం

దీర్ఘకాలికంగా గ్రామాలలో సర్పంచ్ పాలకమండలి పరిపాలన లేకపోవడంతో. గ్రామాలలో అనేక సమస్యలు. సర్పంచులు పాలక మండలి సభ్యులు లేే గ్రామాల అభివృద్ధిలో కీలక భాగస్వామ్యం .




"దీర్ఘకాలికంగా గ్రామాలలో సర్పంచ్ పాలకమండలి పరిపాలన లేకపోవడంతో గ్రామాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయి. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామాలలో గ్రామ సర్పంచులు పాలకమండలి సభ్యులు గ్రామాల అభివృద్ధిలో కీలక భాగస్వామ్యంగా ఉన్నారు. గత సర్పంచులు పాలకమండలి సభ్యులు పదవీకాలం ముగిసిన దగ్గర నుండి గ్రామాలలో సరి అయిన పరిపాలన లేకపోవడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్లు, అభివృద్ధి పథకాలకు ఇచ్చే నిధులు ఆగిపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుబడింది.

మిగతా 4వ పేజీలో



# సీఎంను కలిసిన ఆటా ప్రతినిధులు

**19వ మహాసభలకు సీఎంను ఆహ్వానించిన ఆటా ప్రతినిధులు**

**దశ, ఇంటర్నెట్ డెస్క్ :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అమెరికా తెలుగు అసోసియేషన్(ఆటా) ప్రెసిడెంట్ జయంత్ చల్లా, ఎలెక్ట్ ప్రెసిడెంట్ సతీష్ రామసహాయం రెడ్డి, ఇతర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వచ్చే ఏడాది జూలై 31న జరగనున్న 19వ ఆటా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగాసీఎంతోఅమెరికాలో ఉన్న తెలుగు ప్రవాసుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఆటా మహాసభలకు రావాలని కోరారు. అలాగే 19వ మహాసభల లక్ష్యాలు, కార్యక్రమాల రూపురేఖలను ముఖ్యమంత్రికి వివరించారు. యువత భాగస్వామ్యం, వ్యాపార అవకాశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణలుగా ఉంటాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆటా ప్రతినిధులతో మాట్లాడుతూ, తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ఆటా కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ప్రవాస భారతీయులు, ముఖ్యంగా తెలుగు వాసులు రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. విద్య, ఐటీ, పెట్టుబడులు, సాంస్కృతిక

మిగతా 4వ పేజీలో



# రెండేళ్లలోనే తెలంగాణ రాష్ట్రానికి కొత్త దిశ

- మారుతున్న కాలానికి అనుగుణంగా పనితీరు మారాలి
- డీపీఆర్వోల వర్క్‌షాపులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**దశ, హైదరాబాద్:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, రెండేళ్ల పాలనలోనే తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు ఏ మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచారో, ఆ మార్పును కేవలం

మిగతా 4వ పేజీలో

# త్వరలోనే నాకు మంత్రి పదవి: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**దశ, హైదరాబాద్:**



త్వరలోనే తనకు మంత్రి పదవి వస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణలో తనకు చోటు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాసేవలో ఎప్పుడూ ముందుంటానని, అధిష్టానం నిర్ణయం మేరకు త్వరలోనే శుభవార్త వింటారని పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.



ఆయుధాలతో సహా... లొంగిపోయిన
## 41 మంది మావోయిస్టులు

4వ పేజీలో

# అటవీ భూముల పరిరక్షణలో... ప్రభుత్వానికి చారిత్రాత్మక విజయం.

**దశ, రంగారెడ్డి :**

రంగారెడ్డి జిల్లా సాహెబ్ నాగర్ లోని విలువైన అటవీ భూములకు సంబంధించి సుప్రీంకోర్టు నిన్న కీలక తీర్పు వెలువరించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న న్యాయపోరాటంలో తెలంగాణ అటవీ శాఖకు అనుకూలంగా తీర్పునిస్తూ 102 ఎకరాల భూమి అటవీ శాఖకే చెందుతుందని స్పష్టం చేసింది. ఈ విజయంపై అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ శరవణన్ హర్షం వ్యక్తం చేశారు. సాహెబ్ నగర్ లోని సర్వే

4వ పేజీలో





# మంచిరెడ్డిని కలిసిన నూతన సర్పంచులు

దశ, ఇబ్రహీం పట్నం : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు మెంబర్లు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ప్రజాప్రతినిధులను కిషన్ రెడ్డి శాలువాలతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించాలని సూచించారు.

# భారీగా వీసాల రిజెక్ట్..

- వీసా ఆంక్షలతో అమెరికా వెళ్లేందుకు నిరాసక్తత.
- 2024లో ప్రపంచ దేశాలకు చెందిన చాలా వీసాలు తిరస్కరణ.

**దశ, న్యూఢిల్లీ:**




అగ్రరాజ్యం అమెరికా వెళ్లాలి.. డాలర్లు సంపాదించాలి అనేది ఒకప్పుడు సంపన్నుల కల.. కానీ ఇప్పుడు మధ్య తరగతి వారు కూడా అమెరికా వెళ్తున్నారు. అయితే డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక సీన్ మారిపోయింది. వీసా ఆంక్షలు, నిబంధనలతో అమెరికా వెళ్లేందుకు చాలా మంది వెనుకాడుతున్నారు. అయితే ట్రంప్ రాకముందు కూడా పరిస్థితి ఇలాగే ఉంది. 2024లో ప్రపంచ దేశాలకు చెందిన చాలా వీసాలు తిరస్కరణకు గురయ్యాయి. 2024లో అమెరికా బీ1/బీ2 వీసాలు (బిజినెస్, టూరిజం) తిరస్కార రేట్లు ప్రపంచవ్యాప్తంగా భిన్నంగా ఉన్నాయి. లైచెన్‌స్టీన్, మోనాకో వంటి దేశాల్లో 0%తోపాటు, భారత్ 16.32%తో మధ్యస్థ స్థాయిలో ఉంది.

4వ పేజీలో

జ్వాల **దశ** నిజం.. నిర్భయంగా..

**04**
శనివారం
20-12-2025
WWW.DASHANEWS.COM



# అన్నదానం.. ఎంతో పుణ్యకార్యం

**దశ, కాచిగూడ :** ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. పవిత్ర అమమాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అలాంటిది పదిమందికి పంచి పెట్టడమే మహాదానమని అన్నారు. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు, మతపరమైన సేవలకు తన నిబద్ధతను కొనసాగిస్తుంన్నారు. కార్యక్రమంలో రాఘవ, సతీష్, జగదీష్, ప్రవీణ్ యాదవ్, వీరేందర్, ఆవస్థి, రామేశ్వర్ మిశ్రా, నరేష్ పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్'
# పురస్కారాన్ని ప్రధానం.



**దశ, న్యూ డిల్లీ :**;భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం .ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం భారత్ ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు . కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్‌కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.

# భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌కు ఘన స్వాగతం



**దశ, హైదరాబాద్:** భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్న భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపత్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలోనే తెలంగాణ
# రాష్ట్రానికి కొత్త దిశ



**మొదటి పేజీ తరువాయి**

రెండేళ్లలోనే ప్రజల కళ్ల ముందే నిలబెట్టామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో శుక్రవారం నిర్వహించిన పునశ్చరణ తరగతులకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మేం అధికారం చేపట్టినప్పుడు తెలంగాణ అన్ని రంగాల్లో తీవ్రమైన సంక్షోభంలో ఉంది. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆ సంక్షోభం నుంచి బయటపడి, అభివృద్ధి-సంక్షేమాలను పరుగులు పెట్టిస్తున్నాం" అని పేర్కొన్నారు. ప్రస్తుత మీడియా మార్పులకు అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు డిజిటల్ మీడియా సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వేగంగా విస్తరిస్తున్న సోషల్ మీడియాను ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికి శక్తివంతమైన సాధనంగా వినియోగించాలని అన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి విజయవంతంగా అమలవుతున్న ప్రభుత్వ పథకాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటిని ప్రజలకు చేరేలా సృజనాత్మక ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాకు సమర్థవంతమైన డీపీఆర్‌వోల ను నియమించాలని, ఇతర విభాగాలలో ఉన్నవారి డిప్యూటేషన్‌లను రద్దు చేయాలని, అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సమాచార శాఖ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐడీసీ ఛైర్మన్ మువ్వ విజయబాబు, ఐ&పీఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీఎం సీపీఆర్వో జి. మల్సూర్ పాల్గొన్నారు





## సమస్యలతో సర్పంచ్‌లకు
# స్వాగతం

**దశ, హైదరాబాద్:**

గ్రామపంచాయతీలకు కొత్త సర్పంచులు రావడంతో వారికి గ్రామాలలో అనేక సమస్యలు తో పాటు అభివృద్ధి పనులు , కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలను అమలుపరచడంలో కీలకం కానున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం కూడా సర్పంచులు పాలక మండలి సభ్యులు లే గ్రామాల అభివృద్ధిలో కీలక భాగస్వామ్యం కానున్నారు.సర్పంచ్ పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధిలో రూపురేఖలు మారనున్నాయి. మండలంలో కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లు పాలకమండలి సభ్యులకు గ్రామాలు స్వాగతం పలుకుతూనే, వివిధ సమస్యలు కూడా స్వాగతం పలుకుతున్నాయి. గ్రామపంచాయతీలలో గత సర్పంచులు పాలక మండలి సభ్యులు పదవీకాలం ముగిసిన తర్వాత, దీర్ఘకాలికంగా గ్రామాలలో పరిపాలన లేక అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించడం, డ్రైనేజీ కాలువలలో కూడికలు తీయించడం , పారిశుధ్య పనులను చేయించడం , విద్యుదీకరణ పనులు, స్వచ్ఛమైన త్రాగు నీటి సౌకర్యం గ్రామాలలో ప్రజలందరికీ కల్పించడం, రైతులకు పంటలు పండించేందుకు సాగునీరు అందించడం, యువతకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలను అందించడం, కొన్ని గ్రామాలలో సరియైన రోడ్లు వసతి లేకపోవడం,గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం, బస్ షెల్టర్ నిర్మించడం, విద్య, వైద్యం, గృహం వసతి పేదలందరికీ అందుబాటులోకి తీసుకురావడం, కొన్ని గ్రామాలలో కోతుల బెడద వంటి సమస్యలు సర్పంచులకు దర్శనమిస్తున్నాయి. కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచులు పాలక మండల సభ్యులు స్థానిక రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామ ప్రజలందరినీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ గ్రామాల ప్రజలు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తూ తమ పదవీకాలంలో గ్రామాలు రూపురేఖలు , మార్చాలని గ్రామ ప్రజలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలని వారిని మనస్ఫూర్తిగా అభినందించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షిద్దాం.

## అటవీ భూముల పరిరక్షణలో...
# చారిత్రాత్మక విజయం.

**మొదటి పేజీ తరువాయి**

నంబర్ 201/1లో ఉన్న 102 ఎకరాల భూమి 'గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్'లో భాగమేనని, అది రాష్ట్ర ప్రభుత్వ ఆస్తి అని కోర్టు తేల్చిచెప్పింది.రేపటి నుండి రెవెన్యూ అధికారులు సర్వే చేసి 4 రోజుల్లో హద్దులు ఏర్పాటు. చేయటం జరుగుతుందని అధికారులు తెలిపారు.

ఒకసారి అటవీ భూమిగా నోటిఫై చేసిన తర్వాత, చాలా ఏళ్ల తర్వాత ప్రైవేటు వ్యక్తులు హక్కుల పేరిట దాఖలు చేసే దావాలకు చట్టబద్ధత ఉండదని కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 48A, 51A(g) ప్రకారం అటవీ భూములు జాతీయ సంపద అని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ధర్మాసనం గుర్తుచేసింది.చీఫ్ ఫారెస్ట్ అధికారి శరవణన్ మాట్లాడుతూ, అటవీ శాఖ తీసుకున్న చర్యలు అటవీ చట్టానికి, పర్యావరణ పరిరక్షణ సూత్రాలకు అనుగుణంగా ఉన్నాయని కోర్టు సమర్థించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది అనేక ఏళ్లుగా పడ్డ కష్టం, సేకరించిన ఆధారాల వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు.జిల్లా ఫారెస్ట్ అధికారి (DFO) రోహిత్ గోపిడి మరియు ఇబ్రహీంపట్నం RDO అనంత రెడ్డి కూడా ఈ తీర్పు అటవీ సంరక్షణలో ఒక మైలురాయి అని, ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై ఇది ఒక హెచ్చరిక అని పేర్కొన్నారు.ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరపున సమర్థవంతంగా వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాదులుసి. ఎస్. వైద్యనాథన్, జస్టిస్ (రిటైర్డ్) చల్లా కోదండరాం, ఐశ్వర్య బాటి (అదనపు సొలిసిటర్ జనరల్),కరణం శ్రవణ్ కుమార్ (అడ్వకేట్ ఆన్ రికార్డ్)వీరికి అటవీ శాఖ అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంను కలిసిన
# ఆటా ప్రతినిధులు

**మొదటి పేజీ తరువాయి**

మార్పిడిలో ఆటా వేదికగా నిలుస్తోందని అన్నారు. అలాగే ఈ మహాసభలు తెలుగు ఐక్యతను ప్రపంచస్థాయిలో చాటేలా నిర్వహించేందుకు తమ సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో బోర్డ్ ఆఫ్ ట్రస్టీ, కోచైర్ నరసింహ ద్యాసాని, సాయి సుధిని, ట్రెజరర్ శ్రీకాంత్ గుడిపాటి, ఇతర ప్రతినిధులు శ్రీధర్ బాణాల, కాశీ కొత్త, రామకృష్ణ అలా, సుధీర్ దామిడి, శ్రీధర్ తిరిపతి, పరమేష్ భీంరెడ్డి, రాజు కక్కెర్ల, రఘువీర్ మర్రిపెద్ది, వినోద్ కోడూరు, కిషోర్ గూడూరు, నర్సిరెడ్డి గడ్డికోపుల, విష్ణు మాధవరం, హరీష్ బత్తిని, సుమ ముప్పాల, వేణు నక్షత్రం, లక్ష్ చేపూరి, అనంత్ పజ్జూర్, అరవింద్ ముప్పిడి, తిరుమల్ మునుకుంట్ల, మీడియా సలహాదారు ఈశ్వర్ బండావున్నారు.

## రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో...
# భారీగా గంజాయిని పట్టివేత

**దశ, హైదరాబాద్:**

హైదరాబాద్ లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఐటి ఉద్యోగుల టార్గెట్ చేసుకొని గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని మాదాపూర్ ఎస్ఒటి పోలీసులు పట్టుకున్నారు. సోహెల్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను మాదాపూర్ ఎస్ఒటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర లోని నాందేడ్ నుండి గంజాయి తెచ్చి ఐటి ఉద్యోగులకు సోహెల్ సరఫరా చేస్తున్నారు. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన 5 మంది కస్టమర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# భారీగా వీసాల రిజెక్ట్..



**మొదటి పేజీ తరువాయి**

ఈ డేటా ఆర్థిక స్థితి, రాజకీయ సంబంధాలు, ఇమ్మిగ్రేషన్ రిస్క్‌లపై ఆధారపడి ఉంది.చాలా అధిక ఆదాయ దేశాలు తక్కువ తిరస్కారాలు ఎదుర్కొన్నాయి. ఇవి స్థిరమైన ఆర్థిక వ్యవస్థలు, తక్కువ ఇమ్మిగ్రేషన్ రిస్క్ కలిగి ఉన్నాయి. తక్కువ ఆదాయ దేశాల వీసాలు ఎక్కువగా తిరస్కరణకు గురయ్యాయి. లైచెన్‌స్టీన్, మొనాకో, నార్త్ కొరియా కు చెందిన ఒక్క వీసా కూడా ఆమోదం పొందలేదు. యూఏఈ 1.46 శాతం, జపాన్ 5.76 శాతం, సౌదీ అరేబియా 7.89 శాతం వీసాలు తిరస్కరణకు గురయ్యాయి.భారత్ 16.32%తో 18వ స్థానంలో ఉంది. యూరప్ దేశాలు (ఫ్రాన్స్ 8.50%, జర్మనీ 10.02%) కంటేఎక్కువ కానీ చైనా (25.37%), పాకిస్తాన్ (45.65%) కంటే మెరుగు. భారతీయుల్లో ఐటీ ప్రొఫెషనల్స్, విద్యార్థులు ఎక్కువగా అప్లై చేస్తున్నారు. డాక్యుమెంట్లు, ఆర్థిక నిరూపణలు బలంగా ఉంటేసక్సెస్‌రేటు పెరుగుతుంది.సంఘర్షణలు, పేదరికం, ఇమ్మిగ్రేషన్ చరిత్ర కారణంగా కొన్ని దేశాల్లో 50% మించి తిరస్కారాలు జరిగాయి. ఇరాన్ 55.54 శాతం, కెనడా 56.35 శాతం, ఆఫ్ఘనిస్తాన్ 48.89 శాతం, నైజీరియా 46.51 శాతం, పాకిస్తాన్ 45.65 శాతం వీసాలు తిరస్కరణకు గురయ్యాయి. కెనడా వంటి అధిక ఆదాయ దేశం కూడా అధిక రేటు ఉండటం ఆశ్చర్యకరం హెచ్-1బీ వీసాలపై యూఎస్‌కు వెళ్లి బీ1/బీ2 అప్లై చేసే ట్రెండ్ కారణం.వీసా ఇస్తే అమెరికాలోనే స్థిరపడతారనే అనుమానం(భారత్, చైనా వంటి దేశాల్లో ఎక్కువ). ఉద్యోగం, ఆదాయం నిరూణ లేకపోవడం, అసంపూర్ణ పత్రాలు, పారికార్డులు, యుద్ధాలు, అస్థిరణ(ఆఫ్ఘాన్, ఇరాన్) తదితర కారణాలతో అమెరికా వీసాలు తిరస్కరిస్తోంది. స్విట్జర్లాండ్, సింగపూర్ వంటి దేశాలు తక్కువ రేట్లు కలిగి ఉంటే, భారతీయులు బలమైన టైస్ (ఫ్యామిలీ, జాబ్) చూపించాలి.ఈ డేటా అమెరికా వీసా పాలసీల ప్రపంచ డైనమిక్స్‌ను తెలియజేస్తుంది. భారత్ మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ, మరింత చైతన్యం అవసరం.




## ఆయుధాలతో సహా... లొంగిపోయిన
# 41 మంది మావోయిస్టులు

**దశ, హైదరాబాద్:**

నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో PLGA బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే-47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.